

# భారత సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

పాకిస్తాన్‌తో యుద్ధంలో పాల్గొంటున్న భారత సాయుధ దళాలకు మద్దతుగా సోమవారం జిల్లా కేంద్రంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. టీఎన్జీవో, టీజీవో యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి అమరవీరుల స్తూపం వరకు జరిగిన ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఎన్సీసీ కేడెట్లు, మున్సిపల్ కార్మికులు, డ్రైవర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేతపట్టి "భారత్ మాతాకీ జై" నినాదాలతో ర్యాలీ గళింపజేశారు. అనంతరం యుద్ధంలో



వీరమరణం పొందిన జవాన్ మురళినాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు కాళీచరణ్, పోలీసు, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కాళేశ్వరం పుష్కర ఏర్పాట్ల పరిశీలన

**శెనార్తి మీడియా, జయశంకర్ భూపాలపల్లి :**

సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం పరిశీలించారు. కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో అన్ని పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సరస్వతీ పుష్కరాల్లో పాల్గొననున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని సూచించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. యూపీలో నిర్వహించే కుంభమేళా తరహాలోనే, అంతకన్నా భిన్నంగా మరింత వైభవంగా ఈ సరస్వతీ పుష్కరాలను నిర్వహిం



చబోతున్నాం," అని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. యూపీలో జరిగే మహాకుంభమేళాకు వెళ్లామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొందరు కోరితే, "తెలంగాణలోనే అత్యంత గొప్పగా పుష్కరాలు నిర్వహిస్తాం. దీని కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాకు ఆహ్వానాలు పంపుతాం" అని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. కుంభమేళా కంటే పదిరెట్లు అధికంగా, వైభవంగా సరస్వతీ పుష్కరాలు జరగనున్నాయి. మోదీ ఈ పుష్కరాల కోసం కాళేశ్వరం వచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయాలని ఎంపీ వంశీకృష్ణ కోరారు.

# నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**



జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండలం షెట్ పల్లి, నర్సింగాపూర్, కుందారం, కిష్టాపూర్, పౌనూర్, శివ్వారం, వేలాల గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఇందారం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు మండల తహశీల్దార్ వనజారెడ్డితో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు



**కలెక్టర్ కుమార్ దీపక్**

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

జిల్లా ప్రజల నుండి వచ్చే సమస్యలపై స్పందించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో కలెక్టర్ అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సహకారంతో చొరవ చూపుతామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అర్జీదారులు తమ సమస్యలను కలెక్టర్ ముందు ఉంచారు. తాండూర్ మండలం గోపాలావుపేటకు చెందిన కాసిపాక లక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు ఉందని, నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరగా, మంచిర్యాలకి చెందిన బొడ్డు భీమన్న నిర్మించిన ఇందుకు బిల్లుల కోసం దరఖాస్తు చేశారు. పాతమామిడిపల్లికి చెందిన సత్తయ్య తన తండ్రి భూమి అక్రమంగా ఆక్రమించబోతున్నారని, తన తల్లి పేరిట పట్టా మార్చిడి కోరారు. ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తమ గ్రామాలు మున్సిపల్ పరిధిలోకి విలీనం అయినా ఉపాధి కల్పన లేకుండా సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. చెన్నూర్‌కు చెందిన చల్ల రాజు కొనుగోలు చేసిన భూమిలో కొంత భాగం గోదావరి కాలువలో మునిగిపోయిందని, నష్టపరిహారం కోరారు. ఇందిరమ్మ పథకం విషయంలో వచ్చిన సమస్యపై కుసనపల్లి అన్నపూర్ణ న్యాయం కోరగా, తిమ్మాపూర్‌కు చెందిన భాగ్యలక్ష్మి పూడ్చేసిన కాలువ పునరుద్ధరణ కోరారు. వెంకాయిపల్లికి చెందిన లక్ష్మి గత 70 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమికి నూతన పాస్ పుస్తకం కోరగా, గద్దెరాగడి ప్రాంత ప్రజలు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించారు. రాజీవ్ యువ వికాసం కింద రుణం మంజూరు కోసం పులిమడుగు గ్రామానికి చెందిన పవన్సాయి దరఖాస్తు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ప్రజల అర్జీలను పరిశీలించారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి అభ్యర్థనపై వెంటనే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.





# టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో రక్తదానం

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

టీజీఎఫ్‌డీసీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంచిర్యాలలో సంస్థ అధికారులు, సిబ్బంది సోమవారం రక్తదానం చేసి స్ఫూర్తి దాయకంగా నిలిచారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాగజ్‌నగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి మాట్లాడుతూ, అవసరమైన వారికి రక్తం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఆమెతో పాటు రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్లు గోగు సురేష్ కుమార్, ఎడ్ల లక్ష్మణ్, వి. సునీత, ఫీల్డ్ సూపర్‌వైజర్లు, వాచర్లు, డ్రైవర్లు రక్తదానం చేశారు.రక్తనిధి కేంద్ర ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, రక్తదానానికి పురోగమించిన శ్రావణిని శాలువాతో సత్కరించారు. రక్తదానం చేసినవారికి సర్టిఫికెట్లు అందజేశారు.





## సీపీఐ మండల కార్యదర్శిగా

# చొక్కాల శ్రీశైలం





**శెనార్తి మీడియా, గన్నేరువరం:**

భారత కమ్యూనిస్టు పార్టీ గన్నేరువరం మండల కమిటీని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రకటించారు. ఈ కమిటీని 19 మంది సభ్యులతో ప్రకటించారు. మండల కార్యదర్శిగా చొక్కాల శ్రీశైలం, సహాయ కార్యదర్శులుగా కూన మల్లయ్య, పిప్పల్ల కనుకయ్యను, కోశాధికారిగా కోతి సంపత్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా బోయిని మల్లయ్య, అందె రాజయ్య, ఘర్షకుర్తి శ్రీనివాస్, బోయిని తిరుపతి, చెరుకు ఆంజనేయులు, గాజుల లక్ష్మణ్, నాగయ్య, పరునంది బాబు ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులుగా ముల్కల పవన్, బొమ్మకంటి ఆంజనేయులు, మోలుగురి ఆంజనేయులు, బుర్ర శ్రీను, తాళ్లపెల్లి సంపత్, మడికే సంతోష్, దాసరి శ్రీనువారిని ఎన్నుకున్నారు.

# గోవుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**శెనార్తి మీడియా, వేములవాడ:**

- గోశాల షెడ్లలో ఫాగర్స్ (నీటి తుంపర్ల) యంత్రాలను ఏర్పాటు చేయాలి
- జీవాలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలి
- షెడ్లలో నిలువ చేసిన గడ్డిని తరలించి కోడేలకు కేటాయించాలి
- రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో ఆకస్మిక తనిఖీ

శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో గోవుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. తిప్పా పూర్‌లో గల గోశాలను సోమవారం ఉదయం తనిఖీ చేసిన కలెక్టర్, గోవులకు అందిస్తున్న మేత, తాగునీరు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. గోవుల సంఖ్య, వాటి ఆరోగ్య పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని గోవుల సంరక్షణకు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దాణా, పచ్చిగడ్డి, తాగునీరు తగిన మేరకు అందించాలని, టీకాల విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. గోవుల వయస్సు ఆధారంగా షెడ్లలో విడదీసి ఉంచాలని, వాటిలో నీటి తుంపర్ల యంత్రాలు (ఫాగర్స్) ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలన్న కలెక్టర్, తద్వారా కోడేలు పంపిణీ అనంతరం వాటి స్థానాన్ని ట్రాక్ చేయవచ్చని తెలిపారు. గోశాలలో నిల్వ ఉన్న పచ్చిగడ్డిని తరలించి కోడేలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. అనంతరం గోవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ తనిఖీలో ఆలయ ఈవో వినోద్, జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఏఈవో శ్రీనివాస్, గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

